

## ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.. కలెక్టర్ ఆదర్శ్ సురభి

మిగతా 2లో



ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 31 అక్టోబర్ 2025 | పేజీలు : 10



మిగతా 2లో

# నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాలలో రూ.33.02 కోట్ల నిధులతో నిర్మించిన నర్సింగ్ కళాశాల,వసతి గృహ భవనాల మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నర్సింగ్ కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల విద్యార్థుల వసతిగృహ ఏర్పాట్ల పనులు,ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



### గడువులోగా అనుమతులను

# మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరికి, షెడ్యూల్డ్ తెగలకు చెందిన 6 గురికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది.

2లో

### వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను

# ప్రభుత్వపరంగా ఆదుకుంటాం...

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

**నిండుకుండలా మారిన కేఎల్ఐ కాలువల సందర్శన..**



**కల్వకుర్తి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదుకుంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద్ద, వెంకటాపూర్ గ్రామాలను గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,స్థానిక తహసిల్దార్ ఇబ్రహీంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గత మూడు రోజులుగా కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వడగండ్లతో కూడిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం భారీ వర్షాలతో నిండుకుండలా మారిన కల్వకుర్తి మండల పరిధిలోని వెంకటాపూర్ వద్ద ఉన్న కేఎల్ఐ కాలువను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ కేఎల్ఐ కాలువ ఎత్తు 4 నుంచి 5 అడుగులు పెంచాలని ఇరిగేషన్ శాఖ డిఈ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్శనలో ఎమ్మెల్యే వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ సర్పంచులు దామోదర్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి,రాకేష్ శర్మ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు జమ్ముల శ్రీకాంత్, డేరంగుల శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ,ఇరిగేషన్ శాఖ అధికారులు,ఉన్నారు.

### పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్

# బకాయిలను విడుదల చేయాలి

పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ శివకుమార్**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కార్తీక్**

2లో



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

### మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ బీరయ్య. మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లారం సుదర్శన్ రెడ్డి



**వీపనగండ్ల, ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంతోపాటు పాటు వివిధ గ్రామాల సంబంధించిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లారం సుదర్శన్ రెడ్డి తహసిల్దార్ వరలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదెల బీరన్న యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లారం సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పామ్ రాజశేఖర్ డీలర్ల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవరాజ్ గౌడ్ సంగినేనిపల్లి మోహన్ మునిగొండ గోపి. కావలి మహేష్. నాలుగు నెంబర్ కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్

## బకాయిలను విడుదల చేయాలి

**కొల్లాపూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. కొల్లాపూర్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ శివకుమార్, కొల్లాపూర్ మండల కార్యదర్శి కార్తిక్. మాట్లాడుతూ. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ కళాశాలలో ఏసిపి దాడులు చేయాలని ప్రభుత్వం జీవో తేవడం దిక్కుమాలిన చర్య అన్నారు విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వక ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాక విద్యార్థుల జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కారు అన్నారు కదా ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివి విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వార్త చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసింది అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో .ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు భాను, సంతోష్, సంజీవ్, రాజు, రామకృష్ణ, శివకుమార్, కార్తీక్, బాలకృష్ణ, వెంకటేష్, రాజు, సతీష్, సురేష్, రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాలలో రూ.33.02 కోట్ల నిధులతో నిర్మించిన నర్సింగ్ కళాశాల,వసతి గృహ భవనాల మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో నర్సింగ్ కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల విద్యార్థుల వసతిగృహ ఏర్పాట్ల పనులు,ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నవంబర్ నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేతులమీదుగా నర్సింగ్ కళాశాల,వసతి గృహ భవనాల ప్రారంభోత్సవం తో పాటు రూ.130 కోట్ల నిధుల అంచనా తో మెడికల్ కళాశాల,వసతి గృహ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థినిలు ఉండే వసతి గృహంలో ఇంకా అవసరమైన మౌలిక వసతులు ఏమైనా ఉంటే వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. మెడికల్ కళాశాల సమీపంలోనే నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన పనులు కూడా వేగవంతం చేయాలని,త్వరలోనే తాను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానన్నారు. నర్సింగ్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం,ఇతర పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపిస్తే అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్,డిప్యూటీ ఈఈ శ్రీనివాసులు, ఏఈ రహీం,మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కవిత,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా అనుమతులను మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరికి, షెడ్యూల్ తెగలకు చెందిన 6 గురికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశం లో సి.ఎస్.ఆర్.కింద ప్రభుత్వ పాఠశాలల్లో, పి.హెచ్. సి లలో సదుపాయాలు, వైద్య పరికరాలు, వసతులకు నిధులు మంజూరు చేయాలని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను కలెక్టర్ కోరారు. సమావేశంలో స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ కింద అడ్డాకుల పి.హెచ్.సి.కి లక్ష 80 వేల రూ.ల విలువైన వైద్య పరికరాలు,సౌత్ ఆసియా సిరామిక్స్, బాలానగర్ వారు మహమ్మదా బాద్ పి.హెచ్.సి కి 5 లక్షల రూ.ల విలువైన వైద్య పరికరాలు జిల్లా కలెక్టర్ కు అంద చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదయ్య, టి.జి.ఐ ఐ సి డిప్యూటీ జోనల్ మేనేజర్ గణేష్, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు అక్టోబర్ 30(ప్రజా జ్యోతి ):**పెబ్బేరు మండల కేంద్రంలో ప్రతిపాదిత 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని, నిర్మాణ నమూనా మ్యాప్ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, "నూతన భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాత్కాలికంగా పక్కనున్న భవనాల్లోకి తరలించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి" అని సూచించారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను నిరంతరంగా కొనసాగించాలని, అలాగే టీబీ స్క్రీనింగ్ మరియు డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్లో సమయానికి అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం త్వరలో ప్రారంభం



చిన్నంబావి మండలం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) తెలంగాణ మార్కుఫెడ్ వనపర్తి ఆధ్వర్యంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొప్పునూర్ ద్వారా చిన్నంబావి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి అధికారిక అనుమతి లభించింది. రైతులు తమ కష్టార్జిత పంటకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2400/- క్వింటాల్‌కు విక్రయించే సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొప్పునూర్ సింగిల్ విండో ఛైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి ప్రకటనలో తెలిపారు.ఈ కొనుగోలు కేంద్రం చిన్నంబావి మండల కేంద్రంలో త్వరలోనే ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. రైతులు తమ మొక్కజొన్న పంటను సమయానికి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అలాగే రైతులు భూ పత్రాలు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తదితర అవసరమైన ధ్రువపత్రాలతో కావాలని సూచించారు.రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను సులభంగా పొందే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఛైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభం స్థానిక రైతులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) వానాకాలం సీజన్ 2025- 26 సంవత్సరానికి గాను ధాన్యం కొనుగోళ్లపై రైతుల పిర్యాదులు స్వీకరించాటానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, ఏదైనా సమస్యల ఫిర్యాదుల కోసం ఫోన్ నెంబర్ కు 7995050811 తెలియచేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి గురు వారం ఒక ప్రకటన లో తెలిపారు. ధాన్యం విక్రయించే రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం శుభ్రం చేసి, తేమ శాతం 17% లోపు ఉన్నపుడు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

## ఫర్టిలైజర్ షాప్ లో అర్ధరాత్రి నగదు చోరీ

పెబ్బేరు అక్టోబర్ 30( ప్రజా జ్యోతి):పెబ్బేరు పట్టణంలోని మహేష్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్ లో బుధవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు సెటర్ తాళం పగలగొట్టి లోపలికి వచ్చిన దొంగలు క్యాష్ కౌంటర్లో ఉన్న 15000 నగదు చోరీ చేసినట్లు యజమాని శంకర్ తెలిపారు అక్కడే ఉన్న కుండలో నీళ్లు తాగి మూత్రవిసర్జన కూడా అక్కడే చేసినట్లు సిసి పుటేజీలో దృశ్యాలు కనిపిస్తున్నాయి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




# పశువుల వంతెన నిర్మించాలని.నిరసన జలదీక్ష చేపట్టిన ఆకున మోని చంద్రయ్య యాదవ్

**ఊరి కోసం ప్రజల కోసం గడిచిన 5 గంటలుగా. పారుతున్న నీటిలోనే నిరసన తెలుపుతున్న పట్టు విడువని విక్రమార్కుడిలా జలదీక్ష.సామాజికకార్యకర్త.**



కొల్లాపూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో 50 సంవత్సరాలు పశువుల వాగు దాటుతున్న గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు. రైతులు పంట పొలానికి కూడా ఇదే వాగుల నుండి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఎద్దుల గడలు వాగుల నుండే పోతారు. అనంతరం గ్రామానికి సమీపంలో సోమశిల ఎక్స్ రోడ్డు రామాపురం మధ్యలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గరకి భక్తులు దర్శనం చేసుకోవడానికి వెళ్లే రోడ్డు మార్గము కూడా ఇదే. గత కొన్ని రోజుల క్రితమే చనిపోయిన మనిషిని అంత్రక్రియలు కూడా ఈ వంతెన పైనుండే వైకుంఠ దాబాకు తీసుకు వెళ్లే దారి రోడ్డు. కానీ ఇక్కడ ఉధృతంగా ప్రవేశిస్తున్న వాగుల నుంచే శవాన్ని తీసుకు తీసుకపోయేటప్పుడు ప్రజలు అరిచేతుల్లో ప్రాణాలు పెట్టుకొని శవాన్ని తీసుకువెళ్లి అంత్రక్రియలు చేస్తారు. అలాంటి దౌర్భాగ్యం పరిస్థితి ఇక్కడ ఉన్నది. సామాజిక కార్యకర్త చంద్రయ్య యాదవ్ పలుసార్లు లిఖితపూర్వకంగా ప్రజావాణిలో కూడా సమర్పించారు ఇట్టి విషయాన్ని. పలుసార్లు కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, గ్రామ ప్రజలు కూడా వాస్తవానికి ఇక్కడ వంతెన ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త చేస్తున్న జల దీక్షకు మద్దతుగా తెలిపారు. ఉదయం 8 గంటలకు పశువుల వంతెన బ్రిడ్జి నిర్మాణం కొరకు వాగులో పారుతున్న నీటిలో కూర్చొ జల దీక్ష నిరసన తెలుపుతున్న సామాజిక కార్యకర్త చంద్రయ్యయాదవ్. 50 సంవత్సరాలు రామాపురం గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రోత్సవ విగ్రహాల లాగా కాలం పబ్బం గడుపుతున్నారు తప్పు గ్రామ అభివృద్ధి గ్రామంలో ఉన్న పశువుల వంతెన యొక్క శాశ్వత సమస్యను పరిష్కారం చేయలేకపోయారు అని సామాజిక కార్యకర్త ఆవేదన ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు మంత్రిగా కొనసాగుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు మా గ్రామ సమస్యకు తెలియదా. ఈ గ్రామంలో 20 సంవత్సరాలుగా గ్రామ ప్రజల ఓట్లు వేసుకొని ఏ మనసాగుతున్నారు తప్పు ఇక్కడ బిజి లేక ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము నుంచి ఈ శాఖకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి వంతెనను నిర్మిస్తారని అదేవిధంగా ప్రజా గర్జన నిరసన జల దీక్షను సాయంకాలం 5 గంటల వరకు కొనసాగిస్తానని సామాజిక కార్యకర్త ఆకున మోని చంద్రయ్య యాదవ్ తెలిపారు. ఐదు గంటలు మధ్యలో సమయంలో ప్రభుత్వ అధికారి కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఇక్కడికి వచ్చి పశువుల వంతెన పై బిర్డీని నిర్మిస్తామని వాగ్దానం ఇస్తే దీక్షను విరమించుకుంటానని మీడియా ముందు మాట్లాడారు.

# బంద్ విజయవంతం

- తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని
- ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ యాదవ్



దామరగిద్ద అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం దామరగిద్ద మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ అల్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు బంధు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫీజులు అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరింపులు చేయటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ ఈ చర్యలను వ్యతిరేకిస్తుందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నాం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నేడు జరిగిన బంద్ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు సిద్ధపడుతుందని ప్రభుత్వాని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డి శీను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు సహకరించిన వారిపై కఠినమైన చర్యలు.. ఎస్ఐ కె.రాణి

పెపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధి లోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సంపంగి రేణుక యొక్క కూతురు 15 సంవత్సరాల అమ్మాయి కి బాల్య వివాహం చేసే ప్రక్రియలో భాగంగా 05. జూన్.2025 నాడు లింగాల మండలం చెన్నమ్మ పల్లి గ్రామానికి చెందిన అబ్బాయి తో నిశ్చితార్థం జరిగింది. ఈ విషయమై ఐసిడిఎస్ సూపర్వైజర్ గారి ఫిర్యాదు మేరకు బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన అమ్మాయి తల్లి మరియు అబ్బాయి తల్లిదండ్రుల మీద మరియు మైనర్ బాలికను పెళ్లి చేసుకునే ప్రయత్నం చేసిన అబ్బాయి మీద కేసు నమోదు చేయడం జరిగిందని వారు ఉన్నారు అదేవిధంగా బాల్య వివాహం చేసిన అందుకు ప్రోత్సహించిన వారి అందరి పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు అన్నారు అందుకు బాల్యవిహాలు ఎక్కడ జరిగిన దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని వారన్నారు

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ఎకరానికి రూ "25 వేల నష్టపరిహారం చెల్లించాలని,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు**



**చిన్నంబావి మండలం అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)**
ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా అన్ని రకాల పంటలు నష్టపోయిన రైతు లను మరియు కౌలు రైతులకు నష్టపరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.వరి వేరుశనగ మినుము పంట మరియు మామిడి తోటలు జాలువారి తీవ్రమైన పంట నష్టాలు జరిగిన పంట పొలాలను
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మరియు జిల్లా నాయకులు జి శంకరయ్య నరసింహ నాయక్ చిన్నంబావి మండలం వెలగొండ గ్రామంలో రైతు పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ, ఈ సంవత్సర వర్షాకాలం ప్రారంభ నుండి అధిక వర్షాలు పడడంతో పాటు ఇటీవల 15 రోజులపాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతూ వస్తున్నాయి. ఈ సీజన్లో వరి పంటలు కోత దశలో ఉన్న సందర్భంలో వర్షాల వల్ల దోమపోటు, కంకి తెగుల రోగాల బారిన పడి పంట నష్టాలు జరుగుతున్నాయి.రబీ సీజన్ లో వేరుశనగ, మినుములు పంటలు విత్తే సమయంలోనే ఎడతెరిపి లేకుండా వర్షాల మూలంగా వేసిన విత్తనాలన్నీ కూడా పంట పొలాలలో జాలువారి విత్తనం మొలకెత్తలేదు. దీని మూలంగా ప్రతి ఎకరాకు రైతు 50 వేలకు పైబడి పెట్టుబడి నష్టపోవడం జరిగింది. మామిడి తోటలు పూత దశ ప్రారంభం నెలలోనే భారీ వర్షాల వలన జాలు పారి తెగుళ్ళు పెరగడం, మామిడి చెట్లు ఎర్రబారి పడడం వలన పూత రాకుండా నివారణ జరుగుతుంది.కాబట్టి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల మూలంగా నష్టపోయిన ప్రతి రైతును, కౌలు రైతును ప్రభుత్వము ఆదుకోవాలని, తక్షణమే వ్యవసాయ యంత్రాంగం పంట నష్టాలను నమోదు చేసి ప్రతి ఎకరాకు రైతు పెట్టుబడి కలుపుకొని 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.భూమి ఉన్న ప్రతి రైతు బ్యాంకుల ద్వారా క్రాప్ లోను తీసుకున్న సందర్భంలో పంట బీమా కింద డబ్బులను కటాఫ్ చేసుకునేది బ్యాంకులు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినకాలం నుండి పంట ఇన్సూరెన్స్ ప్రభుత్వం చెల్లించడం లేదు. కాబట్టి రైతాంగానికి పంట నష్టం జరిగిన కూడా పంట నష్టపరిహారము బ్యాంకుల ద్వారా రావడం లేదు.గతం మాదిరిగానే క్రాప్ లోన్ సందర్భంగా ఉన్న ఇన్సూరెన్స్ ను సౌకర్యాన్ని కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని, బ్యాంకులను డిమాండ్ చేస్తున్నాము.

## ఖోఖో క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలి...

**ఖోఖో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధానకార్యదర్శి విలియం...**

**కల్వకుర్తిలో కొనసాగుతున్న ఖోఖో శిక్షణ శిబిరం సందర్శన...**



**కల్వకుర్తి అక్టోబర్ 30( ప్రజా జ్యోతి ):**
ఖోఖో క్రీడాకారులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధానకార్యదర్శి విలియం సూచించారు.కల్వకుర్తి పట్టణంలోని బివిఎన్ఎల్ మైదానంలో కొనసాగుతున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఖోఖో క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధానకార్యదర్శి విలియం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఖోఖో క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఖోఖో క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటేందుకు నైపుణ్యం సాధించాలని పేర్కొన్నారు. వచ్చేనెల 7న పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు క్రీడాకారులు నైపుణ్యం కనబరిచి బంగారు పథకాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖోఖో శిబిరం నిర్వాహకుడు గోకమళ్ళ రాజు,ఫిజికల్ డైరెక్టర్లు పురణ్ చంద్,ప్రకాష్,జగన్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన వరి పంట రైతులను ఆదుకోవాలి.

**రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండ్ల కృష్ణయ్య.**



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** తెలంగాణ రైతు సంఘం ఏఐకేఏస్ బొల్లారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాల వల్ల గ్రామంలో గంగారం భాస్కర్ రెడ్డి, గన్నెముని శివయ్య, ఎత్తం నారాయణ, కావలి శ్రీనివాసులు రైతులు 12 ఎకరాల పైగా వరి పంట నష్టపోవడం జరిగిందని ఇంకా వివిధ గ్రామాలలో ఇతర రైతులు చాలా నష్టపోయిన రైతులను రైతు సంఘం బృందం గురువారం రోజు పరిశీలించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండ్ల కృష్ణయ్య మాట్లాడుతూ ఈ తుఫాను ప్రభావం వల్ల వరి ఇతర పంటలు నేలకొరిగి పంట ఉత్పత్తి దెబ్బ తినడం వల్ల రైతులు నష్టపోవడం జరిగింది. ఈ నష్ట పరిహారాన్ని అధికారులు అంచనా వేసి. ప్రభుత్వాలకు తెలియజేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నష్టపరిహారం ఇవ్వకపోతే రానున్న రోజుల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ కార్యదర్శి వి తిరుపతయ్య, సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్, నాయకులు రంగస్వామి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, నారాయణ, బోయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్**

**మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అంగన్వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ కు చెందిన సి.డి.పి. ఓ.లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశం లో అంగన్వాడీ ల పని తీరు,పిల్లల సంఖ్య, హాజరు, సేవలు, చిల్డ్రన్ హోమ్స్, పోక్సో కేసుల బాధితులకు సేవలు తదితర అంశాలపై ఆమె సమీక్షించి సూచనలు చేశారు. జిల్లాలో అంగన్ వాడీల్లో రిజిస్టర్డ్ అయిన పిల్లల సంఖ్య, ఎంత మంది రెగ్యులర్ గా హాజరు అవుతున్నారు. ఇందులో ఎంతమంది ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారు, ఎంత మంది ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్నారు ఎంత మంది పాఠశాలకు వెళ్ళటం లేదు తదితర విషయాలు పై సమీక్షించారు. అంగన్వాడీ లలో మంచి పౌష్టిక ఆహారం, ఇంగ్లీష్ టాకింగ్ బుక్, బొమ్మలు ద్వారా ప్రీ ప్రైమరీ



విద్య నందిస్తున్నట్లు తెలిపారు.
అంగన్వాడీ లలో రిజిస్టర్ కాని పిల్లల సంఖ్య ను పెంచాలని, ఇందుకు సి.డి.పి. ఓ లు బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి నెల కనీసం ఒకరిని అంగన్వాడీ లలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వివరించి పేద కుటుంబాల పిల్లలను చేర్పించేలా కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ లలో పరిస్థితి పూర్తిగా మారాలని అన్నారు.
నెలల్లో 21 రోజులు హాజరు 46 శాతం సరసరి ఉందని, రెగ్యులర్ గా హాజరు అయ్యేలా అంగన్వాడి టీచర్ లు, సి.డి.పి. ఓ లు కృషి చేయాలని ఆమె అన్నారు.
అంగన్వాడి లలో రిజిస్టర్డ్ సంఖ్య, ఎంత మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్నారు పూర్తి సమాచారం డేటా రెండు రోజుల్లో అందించాలని అన్నారు.
అంగన్వాడి లు పాత పడి పోయే భవనాల్లో నడుప రాదని, అటువంటి చోట్ల పిల్లల ప్రాణాలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందని, వెంటనే వారిని షిఫ్ట్ చేయాలని అన్నారు.అంగన్వాడి పిల్లలను వారి తల్లిదండ్రులు వచ్చే వరకు పంపించ వద్దని స్పష్టం చేశారు.అంగన్వాడి టీచర్ లు సి.డి.పి. ఓ లు పూర్తి బాధ్యత వహించాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు
అంగన్వాడి కేంద్రాల్లో టాయిలెట్ లేకుండా ఉండ కూడదని తెలిపారు స్వచ్ఛ భారత్ కింద టాయిలెట్ లు పూర్తి చేయాలని అన్నారు. అన్ని అంగన్ వాడి లలో త్రాగు నీరు, విద్యుత్ కనెక్షన్, టాయిలెట్ లు ఉండాలని సూచించారు.
బాల్య వివాహాలు జరిగే గ్రామాలను గుర్తించి అక్కడ బేటి పడావో బేటి బచావో కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. బాల్య వివాహాల నిరోధించడానికి తీసుకున్న చర్యలు, ఎన్ని బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకున్నారు ఎన్ని కేసులు నమోదు చేశారు తదితర అంశాలు రివ్యూ చేశారు.స్టేట్ హోమ్ లను చిల్డ్రన్ హోం లు గా మార్చేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. పోక్సో బాధితులకు అందుతున్న సహాయం, వారికి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, డి ఆర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారి ఇమ్మానుయేలు రాజవిది పాఠశాలను ఆకస్మికంగా విజిట్.



కొల్లాపూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి అక్కడి 3 వ. తరగతి విద్యార్థుల పార్ఫామేన్స్ పరిశీలించనైనది. కొంతవరకు సమాధానములు చెప్పారు. ఇంకామీరు బాగా నేర్చుకోవాలని, ధైర్యంగా పాటని చదవాలని, తడబడకుండా సమాధానాలని చెప్పాలని విద్యార్థులకు సూచించనైనది.విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్స్, మిడ్డే మిల్ రిజిస్టర్ చూడనైనది.ఆపాఠశాల స్టార్ స్థాయి ఎస్ . హ్.వి.ఆర్.ను తాగు నీరు, విద్యార్థుల పరిశుభ్రత, టాయిలెట్స్, రూములయొక్క కండిషన్,మొ. విషయాలు పరిశీలించనైనది. విదర్థుల మిడ్డే మిల్. కిచిడి ఆలుగడ్డ కర్రితో విద్యార్థులు భోంచేసారు. వంటవారితో విద్యార్థులకు వేడివేడిగా నాన్యమైన ఆహారము అందించాలని సూచంచారు. ఎస్ . ఏ.1.పేపర్లు అయినవి అయినట్లు దిద్ది ఉండాలని సూచించారు. వారితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు ఉన్నారు.

## హాస్టల్ ను తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ పట్టణం బి కే రెడ్డి కాలనీ లో గల బీసీ బాలుర హాస్టల్ మరియు బోయపల్లి లో గల ఎస్టీ బాలుర హాస్టల్ తనిఖీ చేయడం జరిగింది. అక్కడ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నరా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సమయం వృధా చేయకుండా చదువు పై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.

## మహబూబ్‌నగర్‌లో తెలుగు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) పట్టణంలోని షాషాబగుట్ట హై స్కూల్‌లో చదువుచున్న విద్యార్థినులతో ఓ కామందు దైన ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. ఆ విద్యాలయంలో తెలుగు సబ్జెక్ట్ బోధించే ఉపాధ్యాయుడు పేరుమాల్ల కృష్ణస్వామిపై బాధిత విద్యార్థినిలో ఒకరి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో ఉపాధ్యాయుడు తరగతి గదిలో, అలాగే వ్యక్తిగతంగా విద్యార్థినులపై అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వెలువడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాధిత విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# ఆలయ భూమి వేలం నిర్వహించి కాపాడాలి గ్రామ ప్రజలు

పెబ్బేరు అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):పెబ్బేరు మండలం తిప్పాయి పల్లి గ్రామం లోని శ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి చెందిన 23.05 ఎకరాల భూమికి వేలం నిర్వహించి ఆదాయం ఆలయానికి చిందే విధంగా చూడాలని తిప్పాయిపల్లి గ్రామ రైతులు పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆలయానికి చెందిన 23.05 భూమికి గత కొన్ని సంవత్సరాల నుండి వేల నిర్వహించి వచ్చే ఆదాయంతో గ్రామంలోని ఆంజనేయ స్వామి ధూప, దీప నైవేద్య ఖర్చులు నిమిత్తం ఉపయోగించుకునే వాళ్ళమని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఎండోమెంట్ అధికారులు ఈ నెల 15 తేదీన 23.05 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. వేలం పాడినవారు ఎండోమెంట్ శాఖ కు డబ్బులు చెల్లించ లేదు. ఎండోమెంట్ అధికారులు వారి వేలాన్ని రద్దు చేసి తిరిగి ఈనెల 30 తేదీన వేలం నిర్వహించటానికి




గ్రామంలో చాటింపు వేయించారు. కానీ రాత్రికి రాత్రే ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులకు వేలం వేయటం లేదని ఫోన్ ద్వార తెలిపినట్లు వారు తెలిపారు. అయితే గత కొంతకాలంగా ఆలయ భూమి వ్యవసాయం చేస్తున్న వారే 23.05 ఎకరాల భూమిని ఏ విధంగానైనా సొంతం చేసుకోవాలని ఉద్దేశంతో ఎండోమెంట్ అధికారులతో, అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయి వేలం ను రద్దు చేయించినట్లు వారు తెలిపారు. తిప్పాయపల్లి గ్రామంలోని రైతులందరూ కలిసి ఒక సమావేశాన్ని నిర్వహించుకొని తమ గ్రామానికి చెందిన ఆలయ భూమిని కాపాడుకోవడానికి అందరం కలిసి భూమిని సాగు చేద్దామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎండోమెంట్ అధికారులు త్వరగా వేలంపాటలు నిర్వహించాలని కోరారు. వేలం పాటలు అడ్డుకుంటున్న అధికార పార్టీ నాయకులు అక్రమ దారులను వెనకేసుకొని టెండర్లను రద్దు చేస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో తిప్పాయిపల్లి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాముడు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అనిరుద్ రెడ్డికి తోడుగా అధికారం....

## అభిమన్యుడికి తోడుగా అభిమాన నీరాజనం.....

జడ్చర్ల, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి బీ అధికారంలో ఉన్నాగాని వెన్నంటే తిరిగే అభిమానులు కరువయ్యారని, ఎలాంటి అధికారం, పదవులు లేకున్నా అభిమన్యుడు వెంట అభిమానంతో తిరిగే అభిమానుల సంఖ్య అధికంగా ఉందని స్థానిక ప్రజానీకం చర్చించుకుంటున్నది. గురువారం జడ్చర్ల పట్టణంలో ఏడో వార్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహానికి ఎమ్మెల్యే





అనిరుద్ రెడ్డి వెళ్లగా, ఆయన వెంబడి నాలుగైదు కార్లు ఉండగా, అభిమన్యుడు వెంట వీటి సంఖ్య దాదాపు 25 కి పైగానే ఉన్నాయని స్థానికులు మహాబాటంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్న పార్టీలో ఉన్న రెండవ క్యాడర్ నేతలు నిరాశతో ఉన్నారని, గతంలో ఉన్నటువంటి పార్టీల్లో ఉన్నంత ఉత్సాహం ప్రస్తుత పరిస్థితుల్లో లేదనే అంశం గట్టిగా వినిపిస్తున్నది. ఏది ఏమైనా కార్యకర్తలు, అభిమానులు, యువత ఎప్పటికప్పుడు కొత్తవారిని ప్రోత్సహిస్తారా, లేక పాత వారు చేదయ్యారా అని స్థానిక ప్రజలు అయోమయంలో పడ్డారు.

## ప్రభుత్వ కనీస మద్దతు ధర 2.400 క్వింటాల్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు

### మాజీ డైరెక్టర్ పెబ్బటి కృష్ణయ్య

కొల్లాపూర్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏ. మ్. సి మార్కెట్ యార్డులో ప్రారంభించిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ పెద్దటి కృష్ణయ్య. రైతులకు



కొల్లాపూర్ మార్కెట్ యార్డులో అందుబాటులో కొనుగోలు కేంద్రం ఉంది అని తెలిపారు.అదేవిధంగా రైతులకు ప్రభుత్వము కనీస మద్దతు ధర 2.400 ఒక క్వింటాలకు, కొనుగోలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.రైతులకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలూ అనంతరం రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ? 2400/- క్వింటాలుకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారితోపాటు సింగల్ విండో మాజీ డైరెక్టర్లు శేఖర్ రెడ్డి పశువుల నరసింహ బాలస్వామి భోజ్యానాయక్ మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్ మార్కెట్ యాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరంజ మీద నుండి జారిపడ్డ వ్యక్తి మృతి

(ప్రజా జ్యోతి) 30/అక్టోబర్ 2025



కృష్ణ మండల్ మురహరి దొడ్డి గ్రామానికి చెందిన మాల జిందప్ప గత పది సంవత్సరాల నుండి బతుకుదెరువు కోసం బొంబాయి పోయి ఉండేవాడు. మంగళవారం నాడు సాయంత్రం 14 అంతస్తు నుండి జారిపడ్డ పరంజ పైనుండి పడి చనిపోవడం జరిగింది. జిందప్ప కుటుంబీకులు కన్నీరు మున్నేరు, నీ యొక్క ప్రేమ ఆప్యాయతను మా అందరికీ పంచావు మా మదిలో నీ జ్ఞాపకాలు సంజీవంగా నిలిపావు, నీ వెళ్ళడున్నాన నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ నీ స్నేహం.